పేదలకు దుప్పట్లు, ఆహార పొట్లాలు పంపిణీ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలం విశ్వనాథ పురం పంచాయతీ అనందపురం గ్రామానికి చెందిన మండల వైఎస్సార్‌సీపీ నాయకులు నేతింటి సింహాచలం తన తల్లిదండ్రులు అయిన నేతింటి అప్పయ్య, నారాయణమ్మ జ్ఞాపకార్థం పలువురుకి మంగళవారం దుప్పట్లు, ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. జిల్లాలోని చిలకపాలెం నుంచి నందిగాం వరకు జాతీయ రహదారి పైన ఉన్న అనాథలు వంద మందికిపైగా ఆహార పొట్లాలు, దుప్పట్లు, నగదు పంపిణీ చేశారు. ఈ పంపిణీ పట్ల నియోజకవర్గానికి చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు సింహాచలంను అభినందించారు.

చెకుముకిలో నారాయణ స్కూల్ ప్రథమ స్థానం కైవసం

విశాలాంధ్ర-రణస్థలం : సమాజంలో దాగి ఉన్నటువంటి మూఢనమ్మకాలను రూపుమాపడానికి, అట్లాగే ఈ విశ్వంలో జరుగుతున్నటువంటి ప్రతి సంఘటన వెనుక సైన్స్ దాగి ఉందని సత్యాన్ని తెలియజేయాలనే సంకల్పంతో జన విజ్ఞాన వేదిక హైదరాబాదు వారిచే నిర్వహించబడుతున్న చెకుముకి సైన్స్ టాలెంట్ ఎగ్జామినేషన్‌లో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో తమ స్కూల్ విద్యార్థులు నిలిచారని పాఠశాల యాజమాన్యం తెలిపారు. ప్రథమ స్థానంలో నిలిచిన మా విద్యార్థి ఆణిముత్యాలు 10వ తరగతి పి.హరి, 9వ తరగతి ఎల్.రుషిత, 8వ తరగతి ఎస్.రాజ్ కుమార్‌లు రణస్థలం మండలం తరపున జిల్లాస్థాయిలో పాల్గొంటారన్నారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థి ఆణిముత్యాలకు పాఠశాల డైరెక్టర్ కెల్ల మంజు భార్గవి, కరస్పాండెంట్ కెల్ల. గోవింద్, ప్రిన్సిపాల్ ఎస్.గౌరునాయుడు, గైడ్ టీచర్ కె.గోపి, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియచేశారు.

తిలక్‌ను మంత్రి అప్పలరాజు పరామర్శ

విశాలాంధ్ర-నందిగాం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ మాతృమూర్తి సత్యతమ్మ ఇటీవల మృతి చెందడంతో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మంగళవారం పరామర్శించారు. కణితివూరు గ్రామంలోని తిలక్ స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులు పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పలాస మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు, మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, పాలిన శ్రీనివాసరావు, నందిగామ మండలం ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలివెళదాం

వైస్ ఎంపీపీ లోతుగెడ్డ

విశాలాంధ్ర-కొత్తూరు : నరసన్నపేటలో 23 తేదీ(నెడు)న సీఎం జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభ జనాలు తరలిరావాలని, పాతపట్నం నియోజకవర్గ నాయకులు, వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసివర ప్రసాద్ రావు పిలుపునిచ్చారు. ఆయన ఇక్కడ తన నివాసంలో మీడియాతో మాట్లాడారు, ఈ సభలో భూ హక్కు పత్రాలను లబ్ధిదారులకు అందజేస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర భూ సర్వే జరుగుతుంది. ఈసర్వే ద్రెప్తికి ఇలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా భూ యజమానులకు కొత్తగా భూహక్కు పత్రాలను ప్రభుత్వం ఇస్తుంది. రైతులుకు ఎంతగానో ఉపయోగపడే భూ హక్కు పత్రాలు జారీ ప్రక్రియ మన శ్రీకాకుళం జిల్లాలో సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రారంభిస్తారని వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తెలిపారు. ఈసభ విజయవంతానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు.

నేపాల్ ఇంటర్నేషనల్ గేమ్స్‌లో 'డేగల'దే హవా

విశాలాంధ్ర-పొందూరు : ఎస్‌బికేఎఫ్ సెవెంత్ ఇంటర్నేషనల్ గేమ్స్ పోటీల్లో ఆంధ్ర ప్రదేశ్‌లో చిక్కుళ్ళు జిల్లా జీసీగడ మండలం ఓంద్రంగి గ్రామానికి చెందిన డేగల రాము వరుసగా పవర్ లిఫ్టింగులు బంగారు పతాకం చేపట్టారు. 100 మీటర్స్ రన్నింగ్ పోటీల్లో సిల్వర్ మెడల్స్ పొందగా, లాంగ్ జంప్‌లు సిల్వర్ అలాగే షాట్‌పుట్‌లో సహితం సిల్వర్ మెడల్స్ దక్కించుకున్నారు. పిన్న వయస్సు నుండి డేగల పలు ఆటల పోటీలపై డేగ కన్ను వేసి జిల్లా రాష్ట్రస్థాయిలతోపాటు జాతీయ స్థాయిలో అనేక మెడల్స్ సాధించారు. గ్రామీణ పల్లెలు జన్మించిన రాము డ్రీమ్స్‌పై మంచి ఆదరణ చూపుతూ సత్తా చాటాడు. పొందూరు రాపాక వాండ్రంగి ప్రాంతాల యువతకు ఉత్తేజపరిచి ఆటల్లో శిక్షణ ఇస్తూ అందరిలో ఆదర్శప్రాయుడిగా నిలిచారు. జాతీయస్థాయిలో పొందూరును ఇనుమడింపజేసిన డేగల రాముకు ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు, స్థానిక యంగ్ స్టార్స్ యూత్ క్లబ్ కోచ్ ధర్మవరపు పోలినాయుడు, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధి కాళ్ళకురి శాంతారామ్, పొందూరు, వాండ్రంగి, రాపాక గ్రామాల సర్పంచులు రేగిడి లక్ష్మి, నాగరాజు, కొంచాడ గిరిబాబు, నాగవంశ యువజన సంఘం అధ్యక్షులు అనకాపల్లి శివకుమార్, బూరాడ వెంకటరమణ, సోనీ ఫిట్నెస్ జిమ్స్ సభ్యులు అభినందించారు.

కనుగులవానిపేట నుంచి ఇప్పిలి రోడ్డుకు అనుమతులు మంజూరు

గడపగడకూ మన ప్రభుత్వంలో రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఇప్పిలి గ్రామంలో నిర్వహించారు. మండల పరిషత్ నిధులు నుంచి రు.5 లక్షలు కేటాయిస్తూ కనుగులవానిపేట నుంచి ఇప్పిలికి రోడ్డు వేసేందుకు అనుమతులు మంత్రి ధర్మాన మంజూరు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ మీరంతా ఈ మూడున్నరేళ్ల కాలంలో వచ్చిన మార్పులు గమనించారని, అలానే ఓట్లు అడిగేందుకు కూడా ఇక్కడికి రాలేదన్నారు. ఎందుకంటే గతంలో కూడా మీరు నన్ను ఆదరించారని, ఇప్పుడూ ఆదరిస్తున్నారన్నారు. ఇప్పిలి గ్రామం నా గెలుపునకు ఉపయోగ పడుతోందని, ఎప్పుడు అవకాశం వచ్చినా మీ రుణం తీర్చుకుంటానని చెప్పాను. విశాఖ పట్టణం అన్నది అతి పెద్ద నగరమని రాజధాని ఏర్పాటుకు అన్నింటా అనుకూలంగా ఉందన్నారు. ఈ గ్రామంలో నూటికి 94మందికి గ్రామంలో ప్రభుత్వ

పథకాలు అందుతున్నాయి. 75 సంవత్సరాల అనంతరం ఇప్పటికి కూడా ఇల్లు లేని, కడుపు నిండా తిండి లేని కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు ఈ ప్రభుత్వం సంకల్పిస్తోందని, అందుకే నిస్వార్థంగా, స్వచ్ఛంగా అందిస్తోందన్నారు. ఏదేమన్నా అంటే పెట్రోలు ధర పెరిగిందంటారు. నూనె ధర పెరిగిందంటారు. పప్పులూ, ఉప్పుల ధరలు కూడా పెరిగాయి. కానీ ఇదంతా నిజం కాదని, ధరలు పెరిగాయి కానీ ఇందుకు జగన్మోహన్ రెడ్డి కారణం కాదని దేశమంతటా పెరిగాయని తెలియజేశారు. ఈనెల 23, బుధవారం నరసన్నపేట జూనియర్ కాలేజ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే సీఎం సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. తొలుత యువనేత ధర్మాన రామ్ మనోహర్‌నాయుడు మాట్లాడుతూ రూ.10.4275 కోట్లు మేర సంక్షేమం పేరిట ఆర్థిక లబ్ధి ఇప్పిలి గ్రామస్థులకు కల్పించామని తెలిపారు. 63 మందికి ఇంటి పట్టాలు ఇచ్చామని చెప్పారు. ఎమ్మార్వో వెంకటరావు, ఎంపిడివో రఘు, ఎంపిపి నిర్మల శ్రీనివాసరావు, జెడ్పిటిసి రుప్పా దివ్య, సర్పంచ్ లోలుగు కనక మహా లక్ష్మి, ఎఎంసి చైర్మన్ ముకళ్ల తాతబాబు, వైస్సార్‌సీపీ నాయకులు అంబటి శ్రీనివాసరావు, చిట్టి జనార్ధనరావు, లోలుగు శ్రీనివాసరావు, కరణం శ్రీనివాస్, బొడ్డేపల్లి పద్మజ, చంద్ర మౌళి, చిట్టి రవి, కూర్మరావు, గంగు నరేంద్ర, కంచు వసంత, రాజారావు, బన్నా నర్సింగరావు తదితరులు ఉన్నారు.

మళ్ళీ మళ్ళీ జగన్మోహనరెడ్డే సీఎం : ఎమ్మెల్యే శాంతి

విశాలాంధ్ర-హిరమండలం : మళ్ళీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డేనని పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 98వ రోజు హిరమండలం-2 గ్రామ సచివాలయం పరిధిలో గల దేవరశెట్టి వీధి, గిరిజాల వీధి, అంధవరపు వీధిలోశాసన సభ్యురాలు రెడ్డి శాంతి 268 ఇళ్లకు తిరిగి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మూడేళ్ల సంక్షేమ పాలనలో లబ్దిదారులకు చేకూరిన లబ్దిని వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శాంతి గడప గడపకు వెళ్లి రానున్న ఎన్నికల్లో మన పార్టీ వైస్సార్సీపీని ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి 175 అసెంబ్లీ స్థానాలకు గాను 175 అసెంబ్లీ స్థానాలు గెలిపించి ఎప్పటికీ సీఎం జగన్మోహనరెడ్డినే ఆశీర్వాదించాలని వేడుకున్నారు. ప్రతీ ఇంటికి వెళ్లి అందరి యోగ క్షేమాలు అడిగి పార్టీలకతీతంగా అందిస్తున్న సంక్షేమ పథకాలు గూర్చి వివరించారు. ఎమ్మెల్యే వెంట పిఎసిఎస్ అధ్యక్షులు అందవరం వెంకట్ సురేష్, సర్పంచ్ దేవుడల సుందరమ్మ పోలయ్య, ఎంపీడీఓ బిశైలజ, తహసీల్దార్ బి మురళి మోహన్, వైస్సార్సీపీ మండలఅధ్యక్షులు మీసాల రామకృష్ణ, ఎంపీటీసీలు బెవర గంగాధర్, మండలకో అప్షన్ మెంబెర్ విష్ణు ప్రసాద్ పండా, ఎంపీటీసీ తట్ల శంకర్ రావు, వార్డు మెంబర్, బూర లచ్చయ్య, తోనింగి తవుడు టి మాధవ రెడ్డి, నక్క అనంద్, జోగి శ్రీనివాస్, గొర్లె తిరుపతిరావు, జి.సురేష్, వంజరావు చిరంజీవి, వి.చిన్నారావు, అల్లు శంకర్‌రావు, పంచాయతీ ఈఓ ఏ.నర్సింగ రావు గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు బియ్యం, దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-మెళియాపుట్టి: మండలంలోని ఎగువబందపల్లిలో గ్రామంలో శనివారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో నిరాశ్రయులైన బాధ్యతలకు మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ బియ్యం, దుస్తులు, వంటపాత్రలు తదితర వాటిని పంపిణీ చేశారు. మంగళవారం ఆయన గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబీకుల వద్దకు వెళ్లి అగ్నిప్రమాదం ఎలా జరిగింది తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. జరిగిన అగ్ని ప్రమాదంలో బియ్యం, ధాన్యం, నగదు, బంగారం, ఎలక్ట్రానిక్ వస్తువులు, దుస్తులతో విలువైన వస్తువులు అగ్నిలో కాలిపోయిన పరిస్థితిని చూసి ప్రభుత్వం తరపున రావలసిన పరిహారాన్ని అందించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేందుకు కృషి చేస్తానన్నారు. ఇల్లు కోల్పోయినవారికి ప్రభుత్వంవారు పక్కా గృహాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో ఆయనతోపాటు మాజీ వైస్ ఎం.పి.పి బైరిసింగి దినకరరావు, మండల టీడీపి అధ్యక్షుడు భాస్కర్ గౌడ్, వసంతరావు, శ్రీధర్, గణపతి, షణ్ముఖరావు, రుక్మందరావు, నాయుడులతో పాటు పలువురు టీడీపీ నాయకులు, ప్రజలు తదితరులున్నారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: కబోర్డు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బైపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. శిబిరంలో సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో బి.వెంగళరావు, జె.జె.రావు, ఎం.సత్యం, ఎం.కాంతారావులు పాల్గొన్నారు.

అంతర్ పాఠశాలల ఆటల పోటీలు

విశాలాంధ్ర-బూర్జ : అంతర్ పాఠశాలల ఆటలో పోటీలకు సంబంధించి మండల విద్యాశాఖాధికారి అధ్యక్షతన మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల 30వ తేదీన జూనియర్ మరియు సీనియర్ బాలబాలికల కబడ్డీ, వాలీబాల్, ఖోఖో తదితర ఆటల పోటీలు నిర్వహించనున్నట్టు తీర్మానించడమైనదని ఎంఈవో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయని డి కృష్ణవేణి, మండల స్పోర్ట్స్ ఆర్గనైజర్ నెల్లి వెంకటరమణ, వ్యాయామ ఉపాధ్యాయులు పి గణపతి, మన్మధ, రమణారావు, సునీత, బుజ్జమ్మ, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

రైల్వే పార్కింగ్‌లోని ఆటో మాయం..!

నిర్వాహకుల తీరుపై పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర-ఆమదాలవలస: శ్రీకాకుళం రోడ్డు రైల్వే స్టేషన్ ఆముదాలవలస పట్టణం లో ఉన్న రైల్వే పార్కింగ్ స్థలంలో ముంచిన ఆటో డ్రైవర్ తిరిగి వచ్చి చూడగా ఆటో కనిపించలేదు. పార్కింగ్ నిర్వాహకులను ఆటో కోసం ప్రశ్నించగా మాకు ఏమీ తెలియదని రెక్లెస్‌గా సమాధానం ఇచ్చారు. పార్కింగ్ ఫీజు చెల్లించిన రిసీవ్ట్ తన వద్దనే ఉండగా ఆటో ఎలా మాయమైందని డ్రైవర్ నిలదీయడంతో నీ దిక్కున చోటు చెప్పుకుంటూ పరుష పదజాలంతో నిర్వాహరాలు మాట్లాడడంతో చేయగలిగిందిలేక పోలీసులకు ఫిర్యాదు చేశారు. సలి కాంకు చెందిన ఎడ్ల అప్పన్న తన ఆటోను రైల్వే పార్కింగ్ స్థలంలో ఉంచి అందుకు తగిన రిసిప్ట్ ని కూడా పొంది ఉన్నాడు. ట్రైన్ కి వెళ్ళిన తన బంధువులు తిరిగి వచ్చిన తర్వాత అక్కడికి వెళ్లి చూడగా ఆటో కనిపించలేదు. దీంతో నిర్వాహకులు ను ప్రశ్నించగా తమకు సంబంధం లేదని గట్టిగా మాట్లాడితే రైల్వే పోలీసులు కు ఫిర్యాదు చేస్తా మని చెప్పడంతో వారి వద్ద ఉన్న రసీదుతో పోలీసులు ఫిర్యాదు చేశారు. రోజు రోజుకి సాయి తరుణ్ పార్కింగ్ శ్రీకాకుళం రైల్వే స్టేషన్ వారి ఆగడాలు మితిమీరి పోతున్నాయి. అధికారుల ను మేనేజ్ చేసుకుని ఏ వాహనం స్టేషన్ పరిధి లోకి వచ్చిన ఆ వాహన యజమానితో తగువు లాడు మరి పార్కింగ్ ఫీజు దోచుకుంటు న్నారు. ఆర్టీవో అధికారి ఒకరు ట్రైన్ కు వస్తున్న సంద ర్భంలో అక్కడికి వచ్చిన వాహనానికి పార్కింగ్ ఫీజ్ అడగటంతో డ్రైవర్ ఎన్ని చెప్పినా విన కుండా నిర్వాహకరాలు రెచ్చిపోయింది. స్టేషన్ మేనేజర్ గొడవ పడుతున్న దగ్గరకు వచ్చి సముదాయించినప్పటికీ ఆమె తగ్గకుండా ఇష్టానుసారంగా మాట్లాడారు. దీంతో చేయ గలిగేది లేక పార్కింగ్ ఫీజు చెల్లించి వెళ్లి పోయారు. పార్కింగ్ ఫీజు పేరుతో రైల్వే ప్రయాణికులు కోసం వచ్చిన వారిని కూడా మీరు వదలడం లేదు. వీరి ఆగడాలకు ఉన్న తాధి కారులు కళ్లెం వేయాల్సి ఉంది.

మత్స్యకార సమస్యలపై మంత్రికి వినతి

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట మండలానికి చెందిన రాష్ట్ర మత్స్యకార కార్పోరేషన్ డైరెక్టర్ మద్దు రాజారావు పలువురు మత్స్యకార సంఘాల నాయకులతో కలిసి మంగళవారం వెనుకబడిన తరగతుల శాఖామంత్రి సి. హెచ్. వేణుగోపాలరావుకు విజయవాడ లో వినతిపత్రం అందజేశారు. మత్స్యకార కార్పోరేషన్ చైర్మన్ కోల గురువులు ఆధ్వర్యంలో ఈ బృందం మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి మత్స్యకారులు ఎదుర్కొం టున్న వివిధ సమస్యలను వివరించారు. మత్స్యకారులకు మేలు జరిగేలా వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చొరవతో మత్స్యకారుల సమస్యలకు మోక్షం కలిగేలా చూడాలని విన్నవించారు.

అగ్ని బాధితులకు 'భగత్‌సింగ్ ట్రస్ట్' వితరణ

విశాలాంధ్ర-నరసన్నపేట/పోలాకి : పోలాకి మండలం గుప్పెడుపేటలో ఈనెల 11వ తేదీన అగ్నికి ఆహుతైన 30 ఇళ్ళ బాధితులకు జిల్లాలో కొత్తురు మండలానికి చెందిన భగత్‌సింగ్ ట్రస్ట్ సభ్యులు మంగళవారం రూ.45వేలు విలువ చేసే నిత్యావసర వస్తువులు, బియ్యం, వస్త్రాలు, బిందెలు, బకెట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రమాదంలో వున్న సాటి మనిషిని ఆదుకోవటం ప్రతీ ఒక్కరి బాధ్యతని, గుప్పెడుపేట అగ్ని బాధితులకు ఆదుకోవటం ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు.

ధాన్యం కొనుగోలులో శిక్షణ

విశాలాంధ్ర-హిరమండలం : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సిబ్బందికి శిక్షణ నిర్వహించి సంవత్సరాలలో ధాన్యం కొనుగోలులో జరిగే లోపాలపై క్షుణ్ణంగా చర్చించి వాటిని అధిగమించటానికి సరైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సంఘ చైర్పర్సన్ ఎవి. సురేష్, సీఈఓ లోలుగు మోహనరావు, సంఘ సిబ్బంది పాల్గొని సంఘ ప్రతిష్ఠని పదింతలు పెరిగే విధంగా పని చేయాలని కోరారు.

జెడ్పీహెచ్‌ఎస్ స్కూల్లో మండలస్థాయి ఆటల పోటీలు

విశాలాంధ్ర-ఎల్ఎన్‌పేట : మండలంలోని లక్ష్మీనర్సుపేట, ఓజూష్ట్రం స్కూల్ అవరణ నందు మండలస్థాయి గ్రిగ్స్ ఆటల పోటీలను నవంబర్ 25,26 తేదిల్లో జరుగుతాయని మండల విద్యాశాఖాధికారి ఎస్.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలో ఓజూష్ట్రం స్కూల్ల్ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన వచ్చునని అన్నారు. ఎల్ఎన్‌పేట జెడ్పీహెచ్‌ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.ధనుంజయ్, ఉపాధ్యాయులు దవళ పెంటయ్య ఆధ్వర్యంలో వ్యాయామం, కబడ్డీ, కోకో, వాలీబాల్ ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. 25వ తేదిన బాలురకు, 26వ తేదిన బాలికలుకు జరుగుతాయన్నారు. బాలికలకు ఎత్తు 145 సెం., బరువు 36, బాలురకు 150ఎత్తు, బరువు 41 కలిగి ఉండాలన్నారు.

విజ్ఞాన భాండాగారం విశాలాంధ్ర పుస్తకాలయం

నగరపాలక కమీషనర్ చల్లా ఓబులేసు

విశాలాంధ్ర-శ్రీకాకుళం కలెక్టరేట్ : పుస్తక పఠనం వల్ల మానసిక ప్రశాంతతతోపాటు, విజ్ఞానం కూడా కలుగుతుందని విజ్ఞాన భాండాగారం విశాలాంధ్ర పుస్తకాలయమని శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. స్థానిక బాపూజీ కళామందిర్ రోడ్డులో మంగళవారం విశాలాంధ్ర సంచార పుస్తకాలయాన్ని చల్లా ఓబులేసు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలతో చేసే స్నేహం ఎప్పటికీ మంచి గుర్తులనే మిగుల్చుతుందన్నారు. పుస్తక పఠనంతో మనకు మేధస్సు పెరగడంతో పాటు సమకాలీన అంశాల మీద స్పష్టత వస్తుందన్నారు. విశాలాంధ్ర పబ్లిషింగ్

హౌస్ సామాన్యులకు తక్కువ ధరకు ఎక్కువ పుస్తకాలను అందిస్తుందన్నారు. ఈ సంచార పుస్తకాలయం మన వద్దకే వస్తుందని, ప్రతీఒక్కరూ సందర్శించి మంచి పుస్తకాలు కొనుగోలుచేసి భావితరాలకు కూడా పుస్తక పఠనంవల్ల కలిగే ఉపయోగాలు చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బుక్ హౌస్ మేనేజర్ రవి, సంచార వాహన ఇన్‌ఛార్జి నజీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్బీకేల ద్వారా ప్రతి ధాన్యం గింజని కొనుగోలు చేస్తాం

ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

విశాలాంధ్ర-టెక్కలి : ఆర్బీకెల ద్వారా ప్రతి ధాన్యం గింజని కొనుగోలు చేస్తామని ఇది రైతు ప్రభుత్వం అని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. గడపకు మన ప్రభుత్వం లో భాగంగా టెక్కలి మేజర్ పంచాయతీ సచివాలయం-4, శేరి వీధిలో మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. తక్షణమే పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో పాల్గొని రైతులకు భూ హక్కు పత్రాలు మరియు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఆయన మాట్లాడుతూ ఇది రైతు ప్రభుత్వం అని రైతులకు అన్నివిధాలుగా ఆదు కుంటామన్నారు. ఆర్బికె ద్వారా విత్తనాలు, ఎరువులు పంపిణీ చేశారని, ధాన్యాన్ని కూడా ఆర్బికెల ద్వారా సేకరిస్తామని ప్రతి గింజని కొనే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఆట్ల సరోజినమ్మ, పిఎసిఎస్ అధ్యక్షులు పొన్నాన జనకమోహన్ (చంటి), మేజర్ పంచాయతీ సర్పంచ్ గొండేల సుజాత, ఉప సర్పంచ్ గండి విశ్వశాంతి రెడ్డి, టెక్కలి మండల పార్టీ అధ్యక్షులు బగాది హరి, వైస్ ఎంపీపీ పేరాడ రమేష్, మన్నేల కిషోర్, మండల మహిళ కన్వీనర్ దివ్వల మాధురి, ఎంపీటీసీ సభ్యులు ఫీత హేమలత, దేవాది శాంతమని గోపి,వార్డు సభ్యులు పీత రమణ, దట్టి ధర్మారావు, మండల రజినీ, తోట లోకేశ్వర రావు, ప్రదనో పింకీ, జగన్నాధస్వామి ఆలయ కమిటీ చైర్మన్ సాభతో, చొక్కాకుల జీవన్, టెక్కలి టౌన్ ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, పలువురు టెక్కలి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, పార్టీనాయకులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయసాయిరాజ్

విశాలాంధ్ర-కవిటి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయసాయిరాజ్ అన్నారు. ఈమేరకు మంగళవారం మండలంలోని బెలగాం గ్రామ పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలందని వారికి సత్వరమే సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీన్ బ్యూటిఫికేషన్ చైర్మన్ నర్తు రామారావు, కవిటి, కంచిలి మండలల ఎంపీపీలు కడియాల పద్మ, పైలా దేవదాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కడియాల ప్రకాష్,వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, సర్పంచ్ మద్దిల అన్నపూర్ణ, సర్పంచ్ ప్రతినిధి మద్దిలి ఈశ్వరరావు, ఎన్ని అశోక్,పీఎం తిలక్,నెహ్రూ, మురపల లచ్చయ్య, బీన డిల్లిరావు, ఎంపీడీవో వి.సూర్యనారాయణ రెడ్డి, వివిధ శాఖ అధికారులు, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, మండల వైస్‌ఎంపీపీలు, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, వైస్ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ మూడవ సెమిస్టర్ ఫలితాల్లో కాకినాడ ఆదిత్య మహిళా విద్యార్థుల హవా

విశాలాంధ్ర-శ్రీకాకుళం : నగరంలోని ఎల్ఐసి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు శనివారం విడుదల చేసిన మూడవ సెమిస్టర్ ఫలితాలలో ఉత్తీర్ణత శాతంలో డా.బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ పరిధి కళాశాలల్లో మొదటి స్థానం వచ్చిందని కళాశాల డైరెక్టర్ బి.ఎస్ చక్రవర్తి ప్రకటనలో తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ కె శివశంకర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి స్థానంలో నిలవడం ఆనందంగా ఉందన్నారు. దీనికి కారణం ప్రణాళికాబద్ధంగా తరగతుల నిర్వహించడం అన్నారు. అదేవిధంగా ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవడం కూడా ఒక కారణం అన్నారు. ఈపోటీ ప్రపంచంలో ఉద్యోగాలు సాధించడం చాలాకష్టం అని అలాంటి కొలువులు సాధించడం కోసం విద్యార్థి సీటు పొందిన మొదటి రోజు నుండే క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ఇస్తున్నామని దానివలన విద్యార్థులు మంచి ప్యాకేజీ లతో ఎమ్ఎన్‌సి కంపెనీలలో కొలు వులు సాధిస్తున్నారన్నారు. యూనివర్సిటీ పరిధి కళాశాలల్లో ఉత్తీర్ణత శాతంలో మొదటి స్థానం సాధించినందుకు కళాశాల చైర్మన్ డా.ఎన్ శేషారెడ్డి, సెక్రటరి డా.ఎన్. సుగుణారెడ్డి అకడమిక్ డైరెక్టర్ డా. బిఈవిఎల్ నాయుడు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు.

భూ తగాదాలకు 'సర్వే' ద్వారా స్వస్తి

జిల్లా వైసీపీ అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-నరసన్నపేట: భూ తగాదాలకు సర్వే ద్వారా స్వస్తి చెప్పి, చిన్న కమతాలు వున్న రైతాంగానికి మేలు చేసే జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం ద్వారా హక్కు పత్రాలు పంపిణీ చేసేందుకు నరసన్నపేట వస్తున్న ముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సభను విజయవంతం చేయాలని జిల్లా వైసిపి అధ్యక్షులు, మాజీ ఉప ముఖ్యమంత్రి, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయం ఆవరణలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి, కృష్ణదాస్ మాట్లాడుతూ జిల్లాలో 384గ్రామాల్లో రికార్డు స్థాయిలో సర్వే పూర్తయ్యిందని, ఉత్తరాంధ్రపై ప్రేమతోనే ఇక్కడ సభ ఏర్పాటు చేయటమైందని తెలిపారు. వందేళ్ళ క్రితం బ్రిటీష్ హయాంలో నిర్వహించిన సర్వే తర్వాత నేడు జగన్మోహన్‌రెడ్డి రూ.1000కోట్లు వెచ్చించి, ఆధునిక పరికరాల ద్వారా భూములను

సర్వే చేయించిన ఘనత దక్కించుకున్నారని అన్నారు. రైతుల పక్షపాతి అయిన ముఖ్యమంత్రి సభకు పెద్దఎత్తున జిల్లా ప్రజలు హాజరై, తమ దీవెనలు అందించాలని కృష్ణదాస్ కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్, కరిమి రాజేశ్వర రావు, కళింగ కోమటి కార్పోరేషన్ చైర్మన్, అంధవరపు సూరిబాబు, వైసిపి నాయకులు, చింత రామారావు, పాగోటి రాజారావు, రాజాపు అప్పన్న, ముద్దాడ బైరాగి నాయుడు, బొబ్బాది ఈశ్వరరావు, వైశ్యరాజు కేశవరాజు, కణితి కృష్ణారావు, పతివాడ గిరీశ్వరరావు, రమణ సాహు, బార్ల వేణుగోపాల రావు, లుకులాపు రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

సీఎం జగన్ పర్యటనకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర-శ్రీకాకుళం : భూ హక్కు-భూ రక్ష రెండవ విడత రీ సర్వే కార్యక్రమం జిల్లా నుంచి ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం ప్రారంభించనున్నారు. అందులో భాగంగా నరసన్నపేట కాలేజీ గ్రౌండ్ సిద్ధం అయ్యింది. ముఖ్య మంత్రి పర్యటన నిమిత్తం జిల్లా కలెక్టర్ శ్రీ కేశ్ లాఠకర్, ఎస్పీ జీ ఆర్ రాధిక పలుమార్లు ఏర్పాట్లను పరిశీలించారు. భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, ముఖ్యమంత్రి దిగే హెలీ ప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకూ భారీ కేడ్లు ఏర్పాటు చేశారు. సీఎం పర్యటన నేపథ్యం లో నరసన్నపేట లోని విద్యాలయాలు సెలవును ప్రకటించాయి. వైసీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ దగ్గర ఉండి ఏర్పాట్లను చేస్తున్నారు. ఈ సభకు భారీగా జన సమీకరణం కోసం స్థానిక నాయకులు సనయత్తం అయ్యారు. సీఎం 10:35 నిముషాలకు జమ్ము జంక్షన్ లో ఏర్పాటు చేసిన హేలీ ప్యాడ్ కు చేరుకుంటారు. 10 నిమిషాలు పాటు స్థానిక నాయకులు, అధికారులు స్వాగతం పలికిన అనంతరం అనంతరం జమ్ము జంక్షన్ లో బయలు దేరి 11 గంటలకు సభాప్రాంగణం కి చేరుకుని 10 నిమిషాలు పాటు సర్వే స్టాల్ ను సందర్శించి అనంతరం సభా వేదిక కు చేరుకుని, ప్రసంగించి అనంతరం భూ

హక్కు పత్రాలను లబ్ధిదారులకు అందించనున్నారు. అక్కడ కార్యక్రమం అనంతరం 12:55 అక్కడ నుంచి బయలుదేరి 1:05 కు హేలీ ప్యాడ్ వద్దకు చేరుకుని అక్కడ కొద్ది సేపు స్థానిక నాయకులతో ముచ్చటించి 1:25 హేలీ కాప్టర్ లో బయలు దేరి విశాఖపట్టణం విమానాశ్రయనికి చేరుకుని విమానం లో అక్కడ నుంచి తాడేపల్లి చేరుకుంటారు. ముఖ్యమంత్రి పర్యటన ను జయప్రదం చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం తో పాటు వైసీపీ పార్టీ శ్రేణులు ముమ్మర ఏర్పాట్లు చేశారు.

తీరంలో పర్యాటకుల సందడి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం భావనపాడు తీరంలో మంగళవారం పర్యాటకులతో సందడి నెలకొంది. పలు ప్రాంతాలనుంచి పర్యాటకులు వాహనాలు పైన తీరానికి చేరుకొని సమీపంలోని జీడి తోటల్లో వనభోజనాలు అచరించారు. అలాగే తీరం వెంబడి పర్యాటకులు పెద్దఎత్తున చేరడంతో స్థానికంగా ఉన్న మెరైన్ పోలీసులు అదపు చేశారు. సముంద్రంలోకి ఎవ్వరు వెళ్ళకుండా చర్యలు చేపట్టారు. పలు మండలాల నుంచి పర్యాటకులు తండోపితండాలుగా వచ్చి వనజోభనాలు చేశారు. కర్తీకమాసం గురువారం పోలి పాద్యం వరకు ఉన్నందున ఈ మూడు రోజులపాటు వనభోజనాలు కొనసాగుతాయని అక్కడికి వచ్చిన పర్యాటకులు తెలియజేశారు. అయితే యేడాదికోసారి చేసే వనభోజనాలు ఎంతో ఆనందాన్ని ఇస్తాయని, ప్రతీ యేడాది కార్తీక మాసంలో ఇటువంటి వనభోజనాలు జరుగుతూ ఈ ప్రాంతాన్ని ఎంతగానో అలరిస్తాయని స్థానికులు వెలబుచ్చారు.

ఎంపీటీసీ మృతి

విశాలాంధ్ర-పోలాకి :ఈదులవలస ఎంపీటీసీ సభ్యురాలు, మొయ్యి అలివేలువద్మావతి ఆకస్మికంగా మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ సూచనల మేరకు స్థానిక ఎన్నికల్లో అంగన్వాడీ ఉద్యోగానికి రాజీనామా చేసి ఎన్నికల్లో పాల్గొని గెలుపొందారు. ఆమె అకాల మరణానికి జడ్పీటీసీ సభ్యులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు సంతాపం తెలిపారు.

ఉపాధ్యాయుల శిక్షణ ప్రారంభం

ఏపీఎం పైడి కూర్మా రావు

విశాలాంధ్ర-ఆమదాలవలస : తరగతి గదిలో కలసి పాటాలు నేర్చుకుంటున్న బాల, బాలికలలో కొంతమంది పిల్లలు వెనుక బాటుతనాన్ని గురతించి వారికి ప్రత్యేకంగా ఆటపాటలతో పాటు వారిలో సృజనాత్మకతను వెలికితీసి, పిల్లల భాగస్వామ్యంతో ఉమ్మడి కార్యక్రమాల ద్వారా విషయాన్ని పిల్లలకు పూర్తి గా నేర్చుకోవడానికి అవసరమైన మెలకువలను అందించే ఉద్దేశంతో, ఉపా ధ్యాయులకు నాలుగు రోజుల శిక్షణ ఏర్పాటు చేసినట్లు మండల విద్యా మరియు సంక్షేమ అధికారి అయిన ఏ.పి.ఎం. పైడి కూర్మారావు వివరించారు . స్థానిక మండల రిసోర్స్ కేంద్రంలో మంగళవారం ప్రారంభ కార్య క్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఆశ యాలకు అనుగు ణంగా పిల్లలు చక్కగా చదు వుకోవడానికి పిల్లల సామాజిక మానసిక ఆరో గ్యము, పౌష్టికాహారంతో పాటు విద్యను నేర్చుకోవడంలో వెనుకబాటు తనం లేకుండా, వారిలో ఆసక్తిని పెంచడానికి ఉపాధ్యాయులంతా కృషి చేయాలని సూచించారు. ప్రతం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ మార్గదర్శకాల ప్రకారం టీచింగ్ యట్ రైట్ లెవెల్ (ఖచ్చితమైన స్థాయిలో బోధన) అను అంశంపై ముద్దాడ పేట పాఠశాల నుంచి బమ్మిడి శ్రీనివాసరావు, బొబ్బిలి పేట పాఠశాల నుంచి మెట్ట సన్యాసి బట్లు, రిసోర్స్ పర్సన్స్ గా వ్యవ హరిస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు గణితం పట్ల ఆసక్తిని పెంపొందించడానికి అవసరమైన మెలు కువ లను నేర్పించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు సమగ్ర శిక్ష నుంచి బొడ్డేపల్లి రఘు, క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్స్, ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమిష్టిగా, సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలి

- ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు
- ఎస్పీ జి.ఆర్.రాధిక

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: బుధవారం ఉదయం నరసన్నపేట డిగ్రీ కళాశాల మైదానంలో వైస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి వస్తున్న నేపథ్యంలో మంగళవారం ఉదయం నరసన్నపేటలో ఓ ఫంక్షన్ హాల్ నందు సీఎం పర్యటన బందోబస్తు విధి నిర్వహణలో పాల్గొనున్న పోలీసు అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన విధులలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక దిశానిర్దేశం చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారి జిల్లా పర్యటనకు జిల్లా పోలీసు యంత్రాంగం పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేపట్టిందని తెలిపారు. ఈ బందోబస్త్ నిమిత్తం ఎఎస్పీలు,డిఎస్పీలు, సిఐలు/ఆర్ఐలు, ఎస్సైలు, ఎఎస్సైలు/హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, ఉమన్ ఎఎస్సైలు/హెడ్ కానిస్టేబుళ/కానిస్టేబుళ్ళు హొంగార్డులు మొత్తానికి సుమారు 1500మంది సిబ్బందితో పాటుగా ఆర్డ్ రిజర్వ్,స్పెషల్ టాస్క్ సిబ్బంది ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం బందోబస్తు విధులకు కేటాయించామని ఎస్పీ తెలిపారు. బందోబస్తు విధులలో ఉండే అధికారులు మరియు సిబ్బంది వారికి కేటాయించిన స్థలానికి, సూచించిన సమయానికి విధులకు హాజరయ్యి ఉండాలని ఆదేశించారు. మీటింగు స్థలంలో ఉండే అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తతో ఉండాలని, ట్రాఫిక్ బందోబస్తు మరియు రూటు బందోబస్తులో ఉండే అధికారులు ట్రాఫిక్ నియంత్రణ మరియు మళ్లింపు సవ్యంగా జరిగేలా చూడాలని, వి.ఐ.పి కాన్వాయ్ వచ్చే సమయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీఎం కాన్వే వెళ్లే సమయంలో సామాన్య ప్రజానీకానికి ఎటువంటి అంతరాయం కలగ కుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మీటింగ్ ప్లేస్ గ్రౌండ్ చుట్టూ ఉండే ఎత్తైన భవనాలపై రూఫ్ టాప్ బందోబస్తు సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎవరైనా అనుమానిత వ్యక్తులను గుర్తించినట్లైతే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని తెలియ జేశారు. మీటింగ్ ప్లేస్ గ్యాలరీలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించాలన్నారు. బయటనుండి వచ్చే వాహనాలు కేటాయించిన స్థలాల్లోనే పార్కింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు కె. శ్రీనివాసరావు, విఠలేశ్వర్, డీఎస్పీలు, సిఐలు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఈనెల 24న అర్చరీ పోటీలకు ఎంపికలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : ఈనెల 29, 30తేదీలతో పాటు డిసెంబర్ 1వ తేదీలలో అండర్-19, అండర్-12 బాలురు, బాలికలు ఓపెన్ ఇండయన్ రౌండ్ రికర్వ్, కాంపౌండ్ ఆర్చరీ జట్టు ఎంపికలు కొరకు శ్రీకాకుళం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 24తేదీ ఉదయం 10 గంటలకు స్థానిక కోడిరామ్మూర్తి స్టేడియంలో ఎంపికలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లా అర్చరీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి లోపింటి చిట్టిబాబు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఎంపికల్లో పాల్గొనదలచిన వారు అండర్-19, 2014 జనవరి 1 తరువాత జన్మించిన వారై ఉండాలని, అండర్-12, 2011 జనవరి 1 తరువాత జన్మించిన వారిపై ఉండాలన్నారు. ఆధార్‌కార్డు, జనన ధృవీకరణ ప్రతం, నాలుగు పాస్‌పోర్టు సైజు ఫోటోలు, ఎంట్రీ ఫీజు పట్టుకొని హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాలకు జిల్లా అర్చరీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు లోపింటి చిట్టిబాబు. ఫోన్: 9440677201, 9989978727కు సంప్రదించాలని కోరారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : జాతీయ అంధత్వ, దృష్టిలోపం నివారణ కార్యక్రమంలో భాగంగా, జిల్లా అందత్వ నివారణ సంస్థ శ్రీకాకుళం ఆధ్వర్యంలో సంతబొమ్మాళి మండలం పాతమేఘవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 216 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అలాగే మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల గొదలంలో 38 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వి.అవని తెలియజేశారు. ఈశిబిరంలో ఆప్తాల్మిక్ అధికారి ఎంఆర్‌కే దాస్, విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, దృష్టిలోపంవున్న 20మందిని గుర్తించి, ఉచిత కళ్లద్దాలకు సిఫారసు చేశారు. ముగ్గురు విద్యార్థులను టెక్కలి జిల్లా కేంద్ర ఆస్పత్రికి రిఫర్ చేశారు. విద్యార్థులకు కంటి ఆరోగ్యం సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు టి. శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు పి.కళావతి, ఎంఎల్‌హెచ్‌పి దారపు హేమలత, ఆశా కార్యకర్తలు, ఎస్.రాజేశ్వరి, ఎస్.పార్వతి, ఎం.కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫాసిజంపై పోరుకు సిద్ధం కావాలి

న్యూ డెమోక్రసీ నేత వంకల

విశాలాంధ్ర-పలాస : దేశంలో హిందు మతోన్మాద పాశిజం అమలవుతుందని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ శ్రీకాకుళం జిల్లా కమిటీ కార్యదర్శి వంకల మాధవరావు అన్నారు. మంగళవారం మర్రిపాడు వద్ద శ్రీకాకుళం అమరుల స్థూపం వద్ద 44వ స్మారక సభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిధిగా పాల్గొన్న మాధవరావు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మోడి ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని అన్నారు. అధికారం కోసం లౌకిక భారత దేశాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బ తీస్తూ రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని అన్నారు. 2014లో రాష్ట్ర విభజన జరిగినప్పుడు 15 సంవత్సరాలు ప్రత్యేక హెూదా ఇస్తామని ప్రకటించిన వారు కనీసం పదేళ్లు కూడా అమలు చేయలేదు. ఆంధ్ర రాష్ట్రానికి మోదీ మోసం చేశారని, విభజన హామీలు చట్టం అమలు చేయలేదని, ప్రత్యేక హెూదా గాని, ప్రత్యేక ప్యాకేజీ గాని ఇవ్వలేదని ఆయన విమర్శించారు. కేంద్రం తెస్తున్న రైతు వ్యతిరేక ప్రజావ్యతిరేక విధానాలకు, చట్టాలకు జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అన్నింటికీ ఆమోద ముద్ర వేయడం సిగ్గుచేటని అన్నారు. ఆంధ్రా విభజన జరిగి 8 ఏళ్లల్లో ఒక్క ప్రాజెక్టు కట్టలేదని, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచారన్నారు. రైతులకు ఎరువులు, పురుగుల మందులు, విత్తనా లకు సబ్సిడీ ఇవ్వడం లేదని, రైతులకు జగన్ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 360 మంది శ్రీకాకుళం సాయుధ గిరిజన రైతాంగ పోరాటంలో అమరులైన అమరవీరులకు విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం మురిపిండి ఎరుకమ్మ స్థూపంపై జెండాను ఆవిష్కరించి కామ్రేట్ తామాడ గణపతి, డాక్టర్ చాగంటి భాస్కరరావు, కృష్ణమూర్తి, గోరకల సన్యాసి అమరులకు స్మరించుకున్నారు. కార్య క్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దిల వినోద్‌కుమార్, జుత్తు వీరాస్వామి, గోరకల బాలక్రిష్ణ, సోమేశ్వరరావు, రాపాక మాధవరావు, పోతనపల్లి కుసుమ, పివోడబ్ల్యు మురిపిండి తాతారావు, బాదకల ఈశ్వరమ్మ, జోగి కోదండరావులు పాల్గొన్నారు.

జీరుపాలెంలో ముగిసిన పల్లెనిద్ర

గ్రామ సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న కలిశెట్టి

విశాలాంధ్ర-రణస్థలం : పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా మత్స్యకార గ్రామాలలోని మత్స్యకార కుటుంబాలతో మమేకమై వారి సమస్యలను, గ్రామాల సమస్యలను స్వయంగా కలిశెట్టి అప్పలనాయుడు తెలుసుకున్నారు. మత్స్యకార గ్రామాల అభివృద్ధికై అనుసరించాల్సిన విధివిధానాలను, మత్స్యకార కుటుంబాల ఆర్థికాభివృద్ధికై ప్రభుత్వం అందించాల్సిన సహాయ సహకారాలపై స్వయంగా తెలుసుకున్న ఆయన యువత గ్రామస్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని గ్రామంలో ఉన్న సమస్యలు, 5వేలు జనాభా కలిగిన జీరుపాలెం గ్రామంలో ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా నిర్మాణం చేయాల్సిన అవసరం ఉందని, సముద్రంలోకి వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు అందిస్తున్న ఆర్థిక సహాయం కేవలం బోట్ యజమానికి మాత్రమే అందుతుందని, బోటులో వెళ్లే మత్స్యకార కూలీలకు కూడా ఇది వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని, మత్స్యకార కార్పొరేషన్ ద్వారా నిరుపేద మత్స్యకారులకు రుణాలు మంజూరు చేయడం ద్వారా వారి స్వయం ఆర్థికాభివృద్ధికై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, సముద్రంలో వేటకు వెళ్లే ప్రతీ మత్స్యకారుడు 40 సంవత్సరాల వయసు వచ్చే సమయానికి కంటిచూపు మందగిస్తుందని, వారికి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రభుత్వం ఉచితంగా మందులు అందించాలన్నారు. చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు సముద్రంలో మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుని వారి కుటుంబానికి ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని రాబోయే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ప్రతిఒక్క మత్స్యకార కుటుంబ సమస్య తీరే విధంగా తప్పకుండా కృషి చేస్తానని మత్స్యకారులకు భరోసా కల్పించారు.

ఉచిత నేత్ర వైద్యశిబిరం

విశాలాంధ్ర-మందస : సత్యసాయి బాబా 97వ జయంతి ఉత్సవాలు సందర్భంగా మందస సత్యసాయి భజన మండలి భవన సముదాయం ప్రాంగణంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. వందలాది మంది నేత్ర సమస్యలున్న బాధితులు శిబిరానికి వచ్చి నేత్ర వైద్య పరీక్షలు చేయించుకున్నారు. విజయనగరం శ్రీవెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో నేత్ర వైద్య సహాయకులు వి.నాగరాజు, ఎం.లక్ష్మణరావు, సిబ్బంది మణికృష్ణ, సాయిక్రిష్ణ, వైద్యసేవలు అందించారు.

100 రోజులు పూర్తి చేసుకున్న అభయం ఫుడ్ బ్యాంక్

విశాలాంధ్ర-టెక్కలి : పరిసరప్రాంతాల్లో చాలా మంది అభాగ్యులు ఆకలితో అలమటించడం చూసి చలించిన టెక్కలి అభయం యువజన సేవాసంఘం వాళ్ళు ఇటువంటి వాళ్ళను ఆదుకోవాలనే ఆలోచనతో అంబేద్కర్ జంక్షన్ దగ్గర ఫుడ్ బ్యాంక్ ఏర్పాటు చేసి రోజు 50 మంది అభాగ్యులకు ఆకలి తీర్చుతున్నారు. నేటికి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా నేటి అన్నదాత వారణాసి గోవింద్, చింతాడ గణపతి చేతులమీదుగా అన్నదానం చెయ్యబడిందని అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో నిర్విరామంగా అన్నార్తులకు ఆకలి తీర్చడం చాలా ఆనందంగా ఉందని, దాతలందరికి అభయం సేవాసంఘం తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నారన్నారు. ఈ

కార్యక్రమంలో అభయం సేవాసంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు తో పాటు సంఘ సభ్యులు యస్ సింహాచలం, బోయిన నాగరాజు, మున్నా, యస్ రాజేష్, తిరుమల రావు పాల్గొన్నారు.

పిన్నింటి సాయికుమార్ పరామర్శ

విశాలాంధ్ర-రణస్థలం : తెప్పలవలస పంచాయతీ, సీతారాపురం గ్రామంలో వైఎస్సార్ పార్టీ నాయకులు దన్నాన హరి మాయ్య ఆబోతుల రామారావు, ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని, వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో వైస్ ఎంపీపీ మైలపల్లి కామరాజు, మండల పార్టి అధ్యక్షులు మహంతి పెద్దరామునాయుడు, సర్పంచ్ బొమ్మలాట శ్రీరాములు, మింది శ్రీనివాస్ రెడ్డి, దన్నాన సత్యంనాయుడు, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఐతమ్‌లో కృత్రిమ మేధస్సుపై సదస్సు

విశాలాంధ్ర-టెక్కలి : కేంద్ర విద్యాశాఖ, ఎఐసిటిఈల సౌజన్యంతో నిర్వహించ బడుతున్న 'విద్యాంజలి' కార్యక్రమంలో భాగంగా టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో సిఎస్ఎం, సిఎస్‌సి విభాగాల ఆద్వర్యంలో మంగళవారం కృత్రిమ మేదస్సుపై ఆన్లైన్ సదస్సు జరిగిందని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు తెలిపారు. ఉత్తర ప్రదేశ్లోని మొరాదాబాదు ఐఎఫ్ఎఎం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సి.షాలు స్వచ్చందంగా పాల్గొని భవిష్యత్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆవస్యకత, నేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గూర్చి వివరించారన్నారు. ఈ రంగంలో విద్యాభ్యాసం చేస్తున్న వారికి ఏఏ రంగాల్లో ఉపాది అవకాశాలు మెండుగా ఉన్నవీ చర్చించారన్నారు. వ్యక్తిగత శిక్షణ, ఆటోమిషన్, కార్యాలయ నిర్వహణ, అవినీతి నిరోధం, వాయిస్ అసిస్టెంట్, ఈ కామర్స్ వంటి అంశాల్లో కృత్రిమ మేధస్సు ప్రాధాన్యతపై విపులంగా వివరించారని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులను చైతన్య పరిచే ఇటువంటి స్వచ్ఛంద సదస్సులు మున్ముందు మరిన్ని జరగాలని డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, ఐక్యూఎసి డీన్ డాక్టర్ సి.హెచ్ రమేష్, సిఎస్ఎం, సిఎస్‌సి హెచ్ఒడి డాక్టర్ ఎం.వి.బి.చంద్రశేఖర్లు విద్యాంజలి నోడల్ ఆఫీషర్ ఎస్. భాస్కరబాబు చొరవను అభినందించారు. ఈ సదస్సులో 100 మంది విద్యార్థులు పాల్గొని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అవగాహన కల్పించుకున్నారు.

ప్రకృతి సేద్యం - రైతన్నలకు ఎంతో అవసరం

- ఖర్చు తక్కువ రాబడి ఎక్కువ
- ఎరువులతో పనిలేదు... పంట తెగుళ్లకు భయం లేదు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ప్రపంచం నవీకరణ జరిగిపోయిందని ఎరువులు మందులు విపరీతంగా వాడి రైతన్న నమ్ముకున్న మట్టిని విషపూరితం చేసి, ఆ ఎరువులతో గాలి కాలుష్యం చేసి ఎన్నో బాధలు పడుతున్నారు. భూమికి ఏది ఇస్తే అది మళ్లీ తిరిగి అదే ఇస్తుందనడంలో సందేహం లేదు. వ్యవసాయం చేసేటప్పుడు పాతపద్ధతులు వదలేసి ఎరువలతో పంటలు పండించడం వలన భూమి తన సారాన్ని ఎంత కోల్పోతుందో రైతన్నకు తెలుస్తోంది. భూమికి విషాన్ని ఇస్తే అది కూడా అదే ఇస్తుందనడంలో ఎటువంటి సంశయం లేదు.

ఎచ్చెర్ల మండలంలో చాలా గ్రామాల్లో రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు. దీనివల్ల వారి పంట పొలాలు ఎటువంటి తెగుళ్ల బారిన పడకుండా పంటలు బాగుంటున్నాయి. ఈ సంవత్సరం అకాల వర్షాలు అలాగే ప్రతికూల వాతావరణ పరిస్థితులు వలన ముఖ్యంగా వరి పంటలు అధిక విస్తీర్ణంలో మునుపెన్నడూ లేని విధంగా తెగుళ్ల మరియు పురుగుల బారిన పడి రైతులకు అపారమైన నష్టాన్ని మిగిల్చాయి. ఈ ఖరీఫ్ సీజన్ లో వరి పంటలో సుడి దోమ ఉధృతి అధికంగా పంటలకు ఆశించి అధిక శాతం లో పంటలను నష్టపరచి రైతులకి వ్యవసాయంలో తీవ్రమైన నష్టాన్ని మిగిల్చింది. ఇలాంటి పరిస్థితుల్లో రైతులు పొలంలో పంట చూడాలంటేనే భయంకరంగా ఉందని అస్సలు ఇంతవరకు కూడా పెట్టిన పెట్టుబడులు తప్ప పంట రాబడి పూర్తిగా ఉండదని రైతులందరూ కూడా తీవ్రమైన దిగ్భ్రాంతికి లోనువుతున్నరు. ఎందుకంటే దాదాపుగా పంట చేతికి అందివచ్చిన సమయంలో ఈ విధంగా పంట ఒక్క గింజ కూడా బయటకి తీసుకురావడం లేని పరిస్థితి చాలా హృదయవిదారకంగా ఉందని రైతులు దిక్కు తోచని పరిస్థితిల్లో ఉన్నారు. అయితే ఇలాంటి విపత్కర పరిస్థితిల్లో రైతందరూ కూడా ఇక్కడ ఒకటి నిశితంగా గమనించాల్సిన అవసరం ఉంది.అది ఏంటంటే ప్రకృతి వ్యవసాయం. ఈ ప్రకృతి సేద్యంలో సాగు చేసినటువంటి పంటల్లో ఈ సుడి దోమ ఉధృతి అనేది చాలా చాలా తక్కువగా ఉంది .ఈ వ్యత్యాసాన్ని రైతులు గమనించాలి. అది ఏంటంటే రసాయన వ్యవసాయం చేయడం, అధికంగా పొలంలో ఎరువులు వియోగించడం అలాగే పంట సస్యరక్షణ పద్దతులు పాటించకపోవడం వలన ముఖ్యంగా ఈ సుడి దోమ అనేది వస్తుంది.అందువలన ప్రకృతి వ్యవసాయం మరియు రసాయన వ్యవసాయంలో ఉన్న వ్యత్యాసాన్ని చూద్దాం.

ప్రకృతి వ్యవసాయంలో నేలని సారవంతం చేయడం... ముందుగా ప్రధాన పంట పొలంలో ఏప్రిల్,మే నెలల్లో 18 రకాల నవధాన్యాలు, పలు రకాల విత్తనాలని వేసుకావాలి. తరువాత 40-45 రోజుల తరువాత ఈ పంటలన్నింటిని పొలంలో కలియదున్నుకోవాలి .ఇలా పలు రకాల పంటలు పొలంలో వేసుకోవడం వలన తరువాత వేసే పంటకు అన్ని పోషకాలు నేలలో లభిస్తాయి. తరువాత ప్రధాన పంట విత్తనాలను బీజామృతంలో విత్తనశుద్ధి చేసుకోవాలి ఇలా విత్తనుసుద్ధి చేసుకోవటం వలన నేలనుండి వచ్చే ఏమైనా తెగుళ్ల మరియు శీలింద్రాల నుండి విత్తనాలకు రక్షణ ఉంటుంది. విత్తనాల మొలక శాతం ఎక్కువగా ఉంటుంది. అలగే పంట వేసుకున్న తరువాత ప్రతి 10 రోజులకొకసారి జీవామృతాన్ని పంటకు అందించాలి. ఇలా అందివ్వడం వలన పంటకు కావాల్సిన అన్ని ముఖ్య పోషకాలను జీవామృతం పంటకు అందిస్తుంది. తరువాత ఏదైనా పంటకు తెగులు కానీ పురుగు కానీ వచ్చినట్లయితే మన చుట్టూ దొరికే సహజ వనరులతో కసాయాల్ని తయారు చేసుకుని పిచికారి చేసుకుంటే తెగుళ్ల నివారణ అవుతాయి. ఇలా చేయడం వలన రైతుకి ఏటువంటి ఖర్చు ఉండదు. ఇంకా ముఖ్యంగా పంటకు సస్యరక్షణ పద్దతులు పాటించాలి.ప్రధానంగా వరి పంటలో నాట్లు వేసేటప్పుడు చిగుళ్ళు తుంచి నాటుకోవడం మరియు మధ్యలో కాలి బాటలు తీసుకోవడం అలాగే ప్రధాన పంట గట్లు పై కంది, బంతి, ఆముదం వంటి మొక్కలు వేసుకోవడం వలన చాలా వరకు పురుగుల ఉధృతిని తగ్గించవచ్చు. అలాగే గట్లపై కూరగాయల నీ వేసుకోవడం వలన అదనపు ఆదాయాన్ని పొందవచ్చు. ఇలా పూర్తిగా ప్రకృతి సేద్యం లో రైతులు పంటలు పండించినట్లైతే పెట్టుబడి చాలా చాలా తక్కువగాను ఉండి ఆదాయం ఎక్కువగా వస్తుంది. ఇంకా ప్రధానంగా ప్రకృతి వ్యవసాయ సాగులో నేల సారవంతంగా మారి పంటకు వ్యాధినిరోధకత అనేది ఎక్కువగా ఉండడం వలన పంట ఎంత ప్రతికూల వాతావరణ పరిస్థుతుల్ని అయన తట్టుకుని నిలబడగలదు. కనుక ప్రకృతి వ్యవసాయ పద్దతిలో పండించిన పంట సుడిదోమ బారిన పడకుండా ఉండగలిగింది.

అదే రసాయన వ్యవసాయం చేస్తే.... రసాయన వ్యవసాయంలో పంటలు పండించడం లో భాగంగా పంటకు రైతులు విచక్షణారహితంగా నత్రజని ఎరువులు(యూరియ) తో పాటుగా డిఏపి, పొటాష్ లాంటి ఎరువులను వాడుతారు . ఈ విధంగా ఇవి వాడటం వలన ప్రధానంగా నేల చౌడు బారిపోయి అనేక రకాలైన తెగుళ్ల వ్యాప్తికి దారితీస్తాయి. ఇందులో భాగంగానే ఈ సుడి దోమ ఉధృతి అనేది వరి పైరు లో నత్రజని ఎరువులు వాడటం వలన మరియు పంట లో గాలి వెలుతురు తగిలేలా కాలిబాటలు తీయకపోవడం వలన అలాగే పొలంలో నీరుని నిల్వ ఉంచడం వలన ప్రధానంగా వస్తుంది.



ప్రకృతి వ్యవసాయం వలన నాకెటువంటి భయం లేదు.. మాది ఎచ్చెర్ల మండలం రామ్‌నగర్ కాలనీ నేను గత రెండు సంవత్సరాలుగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నాను. నాకు ఉన్న రెండు ఎకరాల విస్తీర్ణంలో వ్యవసాయం చేస్తున్నాను. ఎటువంటి ఎరువుల వాడటం లేదు. ఎటువంటి తెగుళ్లనైనా నా పంట ఎదుర్కోంటోంది. ఈ వ్యవసాయంతో నేను నమ్ముకున్న భూమితల్లి నాకు మంచి దిగుబడినిస్తోంది. జరుగుళ్ల మోఖలింగం



ఖర్చులు లేవు, భయం లేదు... వ్యవసాయంలో ఎటువంటి సమస్యలకైనా కషాయాలు తయారుచేయడం నేర్చుకున్నాం.. దానితో ఎటువంటి సమస్యనైనా మా పంటలు ఎదుర్కొంటున్నాయి. అందువల్ల ఎటువంటి భయం లేదు. ఎరువుల కోసం పెట్టే ఖర్చులు మిగిలాయి. ప్రకృతి వ్యవసాయం చేసే సిబ్బంది అన్నింటికి పలు సూచనలు చేస్తున్నారు. ఈ వ్యవసాయం ఎంతోగానో లాభసాటిగా ఉంది. అందువల్ల రసాయన వ్యవసాయానికి స్వస్తి చెప్పి ప్రకృతి వ్యవసాయ సేద్యం బాటలో పయనిస్తున్నాను... జె.రామారావు

సీఎం సభకు వైసీపీ జనసమీకరణ

విశాలాంధ్ర-నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ నెల 23వ తేదీన నిర్వహించే ముఖ్యమంత్రి, వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి సభకు వైసిపి నాయకులు, వార్డు మెంబర్లు జనసమీకరణ మంగళవారం చేశారు. పట్టణంలోని హడ్కో కాలనీ, పెద్దపేట, బజారు వీధి, సత్యవరం తదితర వీధుల్లో మహిళలకు ముఖ్యమంత్రి అందిస్తున్న సంక్షేమ పథకాలు గూర్చి వివరించి, వ్యవసాయ భూములు రీ-సర్వే చేయించి, తద్వారా గ్రామాల్లో ప్రశాంత వాతా వరణం కల్పించిన ముఖ్యమంత్రి, సభకు అధిక సంఖ్యలో మహిళలు, పథకాల లబ్ధిదారులు, ప్రజలు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీముఖలింగం దేవాలయం, డైరెక్టర్, సవర శైలజ, ఎంపిటిసి, వైశ్యరాజు కేశవరాజు, పొట్నూరు సాయిప్రసాద్, వార్డ్ మెంబర్, పొట్నూరు కృష్ణప్రసాద్, వైసిపి నాయ కులు, దండి జయప్రకాష్, మరువాడ సుధారాణి, కలివరపు శ్రీధర్, ధీర్ఘాశి బాబు, ధనరాజ్ తదితరులున్నారు.

శ్రీ చింతామణి అమ్మవారికి సౌండ్ సిస్టం వితరణ

విశాలాంధ్ర-కవిటి : మండల విలవేల్పు శ్రీచింతామణి అమ్మవారి మందిరంకు శ్రీ చింతామణి అమ్మవారి ట్రస్ట్ (కవిటి),హైదరాబాదుకు చెందిన ఇంద్ర దేవి, చింతామణి కుమార్ లు సత్య సాయి బాబా జన్మదినం పురస్కరించుకొని 50 వేల రూపాయలు విలువ సౌండ్ సిస్టంను వితరణగా అందజేశారు. ఈమేరకు మంగళవారం శ్రీ చింతామణి ట్రస్ట్ సభ్యులకు అందజేశారు.

పుస్తకం ఉత్తమ నేస్తం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: సమాజం సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్నా గ్రంథాలయాల ప్రాధాన్యం కొనసాగుతోందని స్థానిక ఎంపీయుపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హనుమంతు శివప్రసాద్ అన్నారు. గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు ఆదివారం బహుమతులు అందజేయటం జరుగుతుందని, గంధాలయ అధికారి జి. బ్రమ్మయ్య తెలిపారు,. ఈ కార్యకమ్రంలో పలువురు ఉపాధ్యాయులు, పాఠకులు పాల్గొన్నారు.